# కర్నూలు । నంద్యాల వార్త

9 సెప్టెంబర్, 2024 సోమవారం పేజీలు 4


## కుల మతాలకు అతీతంగా వినాయక ఉత్సవాలు.. : మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ దర్శించుకున్నారు. ముందుగా రాంబోట్ల దేవాలయం వద్ద కొలువుదీరిన వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాతబస్టాండ్‌లోని కురువ వీధిలో ఉన్న వినాయక విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వరదల నుండి ప్రజలను రక్షించాలని వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు. కుల మత బేదాలు లేకుండా ప్రజలందరు కలిసి వినాయకచవితి పండుగను జరుపుకోవడం కర్నూలు ప్రత్యేకత అన్నారు. హైదరాబాద్ తరువాత కర్నూలులోనే వినాయక ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని చెప్పారు.

## కలెక్టరేట్‌లో పరిపాలన.. గణనాథుని వేడుకలు..!

- విశేష పూజలు నిర్వహించిన కలెక్టర్ దంపతులు

**నంద్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సంధర్భాన్ని పురష్కారించుకొని శనివారం కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా శ్రీహరి దంపతులు పాల్గొని పరిపాలన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సధర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ సర్వ విఘ్నాలను అధిక మించి జయమును కలిగించే వినాయకుడి ఆశీర్వాదములతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, బుద్ధి-సిద్ధినిచ్చి ధుఖాన్ని నివారించి సంతోషాన్ని కలిగిచే గణేషుడు జిల్లా ప్రజలకు వారి కుటుంబ సభ్యులకు ఆయు ఆరోగ్యాలు ప్రసాధించాలని కోరుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.పద్మజ, కలెక్టరేట్ ఏవో రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్‌లో.. అవినీతి రాజ్యమా..!

- కర్నూలులోని సబ్ రిజిస్ట్రార్‌లపై పెరుగుతున్న వివాదాలు
- అయినా వారినే కొనసాగిస్తున్న ఉన్నతాధికారులు
- ఉన్నతాధికారులపై విమర్శలు చేస్తున్న ప్రజలు

కర్నూలు నగరంలో కర్నూలు మండలం, కల్లూరు మండలానికి సంబంధించి రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కూడా ప్రైమ్ ఏరియాలో ఉండటంతో.. పెద్దపెద్ద మొత్తాలలో లావాదేవీలు జరుగుతాయి. ఇక్కడి భూములకు భారీ ధరలు ఉండడంతో రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా బాగానే వస్తాయి. అయితే ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు.. వక్ఫ్ భూములు.. మాన్యం భూములు.. వంక పోరంబోకులు.. మసీదు భూములు.. దేవాలయ భూములు.. ఇలా రకరకాలుగా రిజిస్ట్రేషన్ చేయకూడని భూములు చాలానే ఉన్నాయి. వాటి ధరలు కూడా పెద్ద స్థాయిలోనే ఉన్నాయి. అలాంటి భూములు రిజిస్టర్ చేస్తే ఒక సెంటుకు లక్ష రూపాయలు చొప్పున కూడా ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని రిజిస్ట్రేషన్‌లను ఉదాహరణగా తీసుకోవచ్చు. కాగా కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పనిచేసిన అధికారులు పెద్ద స్థాయిలో అవినీతికి పాల్పడడం... సస్పెన్షన్ కావడం పరిపాటిగా జరుగుతుంది. తాజాగా కర్నూలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసిన ఒక సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్‌కు గురయ్యారు. కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గతంలో పనిచేసిన ఒక అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. దీంతో సస్పెన్షన్‌కు గురయ్యాడు. అంతకుముందు పనిచేసిన ఒక మహిళ అధికారి మసీదు భూములను రిజిస్ట్రేషన్ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ల మాయతో రిజిస్ట్రేషన్లు చేసి సస్పెన్షన్‌కు గురయ్యారు. అంతకుముందు అధికారి మరో వివాదంలో సస్పెన్షన్‌కు గురయ్యారు. ఇలా కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో అవినీతి జరగడం సర్వసాధారణం... అధికారులపై ఆలస్యంగా వేటు పడటం కూడా సర్వసాధారణం.

ఒక సబ్ రిజిస్ట్రార్ అవినీతికి పాల్పడ్డాడని తెలిసిన వెంటనే వారిపై ఉన్నతాధికారులు వేటు వేయడం లేదు. ఆ అవినీతి స్థాయి పెరిగి పెద్ద స్థాయిలో ప్రభుత్వాదాయానికి, ప్రజాధనానికి గండి పడిన తర్వాత... ప్రజల నుంచి ఒత్తిడి పెరిగాక... అప్పుడు సస్పెన్షన్ చేస్తున్నారు. అప్పటికి జరగాల్సిన నష్టం జరిగిపోతూనే ఉంది. తాజా పరిస్థితి కూడా అలాగే ఉంది. కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ గత నెలలో ఆదోని ప్రాంతంకు చెందిన స్థలం విషయంలో నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేశాడు. కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

• వివరాలు 2లో





ఒక అధికారి చేసిన రిజిస్ట్రేషన్‌పై పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మరో అధికారి చేసిన రిజిస్ట్రేషన్ తప్పంటూ మున్సిపల్ అధికారులు రద్దు చేశారు. అయినా అదే అధికారులను విధుల్లో కొనసాగిస్తున్నారు. మరి ఆ అధికారులు ఇంకా ఎంత అవినీతి చేయాలి ? అని ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. ఆ ఇద్దరు అధికారులు ప్రస్తుతం కర్నూలు జిల్లా కేంద్రంలో దర్జాగా పనిచేస్తున్నారు. వారిపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అనే ప్రశ్నకు సమాధానం చెప్పేవారే కరువయ్యారు. ఇందులో ఉన్నతాధికారుల ఆంతర్యం ఏమిటి అనే ప్రశ్నతో పాటు ఈ వ్యవహారంలో ఎవరికి ఏం లాభం అనే చర్చ జరుగుతోంది.

కర్నూలు, ప్రభాతవార్త :

## శ్రీశైలం డ్యాం నుండి.. 8గేట్లతో నీటివిడుదల..!

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్08, ప్రభాతవార్త** శ్రీశైలం రిజర్వయర్ 8 రెడియల క్రస్ట్‌గేట్లు నుండి నీటి విడుదల కొనసాగుతుంది. ఈక్రమంలోనే వరద నీరు మరింత పోటేత్తడంతో ఇంజనీర్లు సాగర్‌కు నిటిని దిగువ సాగర్‌కు సాగనంపుతున్నారు. ఈక్రమంలోనే ఆదివారంనాడు సాయంత్రం సమయానికి 8రెడియల్ క్రస్ట్‌గేట్లును ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 2,19,096 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. జలశయం ఇంజనీర్లు గరిష్టస్థాయి నీటినిల్వలు ఉంచడంతో గంగమ్మ తోనికిసులాడు తుంది. రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని జేన్-కొ అధికారులు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 883.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 206.9734 టియంసిలుగా నమొదు అయింది. ఎగువ జూరాల గేట్ల ద్వారా 1,40,060 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 28,779 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 35,832 క్యూసెక్కుల నీరు మొత్తం 2,05,660 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరు తుంది. కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,822 క్యూసెక్కుల నీరు, ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,116 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం స్పిల్‌వే, రెండు జలవిధ్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుండి మొత్తం దిగువ సాగర్‌కు 2,87,034 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



## దందా.. షురూ..!

- : గరుసులో మూడు లక్షలు..
- : రిజిస్టర్ ఆఫీస్ నుండి పది లక్షలు..
- : అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు..
- : కోడిగుడ్డులో లక్ష..
- : ఎవరి కోసం ఈ దందా..?
- : ఎవరు ఆ షాడో..!



**ప్రస్తుతం ఉన్న ఈ రాజకీయ వ్యవస్థలో రాజకీయం.. అంటేనే ఒక వ్యాపారంగా మారింది. రాజకీయాల్లోకి రాకముందు మేము వచ్చి అది చేస్తాం.. ఇది చేస్తాం.. అవినీతి లేని పరిపాలన నిర్మిస్తాం..అని ఎన్నో వాగ్దానాలు మంచి మంచి సూక్తులు చెబుతూ రాజకీయాల్లోకి రావడం షరా మామూలు అయిపోయింది. రాజకీయ చదరంగం తెలియని మామూలు ప్రజలు ఈ మాయమాటలు నమ్మి మోసపోతున్నారు. ఏమి జరుగుతుందని పూర్తిగా తెలుసుకునే లోపే కొంతమంది రాజకీయ నాయకులు దోచుకుపోతున్నారు. అయితే నియోజకవర్గంలో ఇప్పటినుంచి ఇలాంటి రాజకీయాల్లో ఉండవని భావించిన ఆదోని నియోజకవర్గ ప్రజలు ఆశలు అడియాశలు అయ్యాయనే ఆరోపణలు వినపడుతున్నాయి.**

**ఆదోని అర్బన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** గతంలో చేసిన విధంగానే ఉన్నట్లుండి మరల అన్ని దందాలు మొదలుపెట్టారంటూ పెద్దఎత్తున చర్చలు మొదలుపెట్టారు. గత ప్రభుత్వంలో చేసిన దందాలే మరలా మొదలు పెట్టారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రతి నెల దందాలో భాగంగా గరుసును తరలించే ముఠా నుండి మూడు లక్షల రూపాయలు, కోడిగుడ్లు సరఫరా నుండి లక్ష రూపాయలు, రిజిస్టర్ ఆఫీసు నుండి పది లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారంటూ పెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నా ఈ వ్యవహారం అంతా ఒక అనుచరుడు నుండి వసూలు చేయిస్తున్నట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇదేకాకుండ ఇసుక తరలించే ఒక్కొక్క టిప్పర్ నుండి రోజుకు రూ.3వేలు, ఇసుక తరలించే ట్రాక్టర్ నుండి ప్రతి నెల రూ.12వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా చెల్లించని వారి వాహనాలను రోడ్లపై రానివ్వకుండ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం అంతా ఒక ప్రజానాయకుడు అండదండలతో చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాలన్నీ చక్కబెట్టడానికి ఒక షాడోను ఏర్పాటు చేసుకుని వ్యవహారాలన్నీ నడుపుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిరుపేదల కడుపు నింపే రేషన్ బియ్యంతో కూడా ఇటీవల ఈ షాడో నేతృత్వంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు తెరతీసినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ రేషన్ బియ్యం సరఫరా నుండే ప్రతినెల రూ.10నుంచి రూ.15లక్షల ఆదాయం పొందుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరో ఒక ప్రజా నాయకుని అభయంతోనే ఇవన్నీ జరుగుతున్నాయన్నట్లు తెలుస్తోంది. పాలన మారినా రాజకీయ నాయకులు మారినా అవినీతి వ్యవస్థను మాత్రం ఎవరూ మార్చలేకపోతున్నారని ఈ సంస్కృతి ఇలాగే కొనసాగితే మాత్రం ముందు ముందు ఎవరు కూడా ఎలక్షన్స్ సమయంలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడానికి కూడా ఆలోచించే పరిస్థితి నెలకొంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా నాయకులనే నమ్ముకున్న ప్రజల పరిస్థితి ఏమవుతుందో అన్న ఆందోళన ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది.

## తుఫాన్ వల్ల దెబ్బతిన్న ప్రతి ఎకరాకు పరిహారం అందించాం-మంత్రి బిసి

**సంజామల(కోవెలకుంట్ల), సెప్టెంబరు 8, ప్రబాతవార్త** బంగాళాఖాతములో ఏర్పడిన అల్పపాడనం వల్ల కురిసినర బాకీ అతిబారీ కుండ వర్షాలకు రాష్ట్రంలోని నలుమూల పంటు దెబ్బ తిన్నాయని ముఖ్యమంత్రి విజయవాఇడ బుడనేరువల్ల అపార నష్టం వాటిల్లిందని అలాగే తుపాన్ వల్ల పాలేరు వదగు ఉదృతికి సంజమాల మండలములో దెబ్బ తిన్న వరిపంట త్రపి ఎకరాకు పరిహారము అందించే ఏర్పాట్లు చేస్తానని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి రైతులకు మామీ ఇచ్చారు. శనివారము సాయంత్రము మంత్రి తన నియోజకవర్గంని సంజామల మండలంలో సాయంత్రము 5గం టలకు పర్యటించారు. ఈసందర్భము మండల ప్రజలు రైతులు అయనకు ఘన



స్వాగతము పలికారుప. వర్షకు కురుస్తున్న రైతుల సమస్యను కల్లారా రూడటానాకి బిపి వర్షాని కూడా లెక్క చేయ కుండా పర్యటను వెల్లారు అక్కడి రైతుల గోడరు అయన ప్రత్యక్షంగా చూశారు. పాలేరు ఉదృతికి సాగు చేసిన వరి ఇతర పంటలను అయన పరిశీలించారు. ఈసందర్భముగా మంత్రి బిసి మాట్లాడుతూ పాలేరు వాగు వల్ల దెబ్బతిన్న పంటను అంచనా వేసి వెంటనే తనకు నివేఇకి ఇవ్వాలని వ్యవసాయ ఇతర కెసి యస్అర్‌బిపి మైనరు ఇరిగేషన్ అదికారును మంత్రి అదేశించారు. అనంతరము అయన రోడ్డు మార్గాన వస్తుండగా వ్యవసాయ కూలీలు అయనకు చూడటానాకి అరాట పడుతుండగా తన కాన్వాయ్‌ని అపి మరి మహిళా కూలీలను ముచ్చటించారు.

## వినాయక ఘాట్‌ను పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్

: భద్రత ఏర్పాట్లపై అధికారులకు సూచనలు

**కర్నూలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** వినాయక నిమజ్జన ఘాట్ ను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పరిశీలించారు. కెసి కెనాల్, వినాయక్ ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గణేష్ నిమజ్జనం సంధర్భంగా వినాయక విగ్రహాలు బయలుదేరే మొదటి రాంబోట్ల దేవాలయం, బాదం మాస్క్ మీదుగా, కింగ్ మార్కెట్ , కొండారెడ్డి బురుజు మీదుగా అంబేద్కర్ సర్కిల్, రాజ్ విహార్ మీదుగా వెళ్లే వినాయక విగ్రహాల ఊరేగింపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వినాయక నిమజ్జనం ఘాట్లోని కేసి కెనాల్ దగ్గర వినాయక విగ్రహాలను ఎత్తే భారీ క్రేన్లను దానికి సంబందించిన డ్రైవర్లను, గజ ఈత గాళ్ళను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఇతర శాఖలకు అధికారులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ సిఐలు ప్రసాద్, రామయ్య నాయుడు, మురళీధర్ రెడ్డి, కేశవరెడ్డి, నాగరాజరావు, ట్రాఫిక్ సిఐ మనసూరుద్దీన్, గణేష్ ఉత్సవ సమితి కమిటి సభ్యలు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.



## మంత్రి బీసీకి వినతులు.. సమర్పించిన ప్రజలు

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ప్రజలు తమ సమస్యల పై వినతిపత్రాలను అందజేశారు. ఈ మేరకు నంద్యాల జిల్లా నలుమూలాల నుంచి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, తేదేపా నాయకులు, కార్యకర్తలు వారి వారి సమస్యల పై వినతిపత్రాలు అందించారు. దీంతో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తమ వినతులను స్వీకరించి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించడంతో పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వినాయక నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం - డిఎస్పీ రామాంజి నాయక్

- : మొత్తం 70 విగ్రహాలను తరలిస్తున్నట్లు వెల్లడి
- : శాంతి భద్రతాలకు విఘాతం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు
- : నేడు ఆత్మకూరు, వెలుగోడు, ప్రాంతాలలో నిమజ్జన వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్08, ప్రభాతవార్త:** నేడు వినాయక నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి రామాంజి నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలో డిఎస్పీ కార్యాలయంలో ప్రభాత వార్తతో ప్రత్యేకించి మాట్లాడారు... ఉదయం 9.30గంటల నుంచి వినాయక మండపాల వద్ద విగ్రహాలను ట్రాక్టరులలో ఎక్కించే విదంగా కమిటి బృందం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఆత్మకూరు పట్టణంలో దాదాపు 40కిపైగా వినాయక విగ్రహాలు వెలిసాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మరో 30 వినాయక విగ్రహాలు నిమజ్జన వేడుకలకు తరలి రానున్నాయని తెలిపారు. సీరియల్ నెంబరు ప్రకారంగా వెళ్లాని వివరించారు. నిమజ్జన వేడుకలో శాంతి భద్రతాలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. మొత్తం పోలీసు సిబ్బంది డిఎస్పీ 1, సిఐలు 4, ఎస్ఐలు 13, ఏఎస్ఐలు 51, కానిస్టేబుల్ 164, హోంగార్డులు 35, ఎపిఎస్‌పి పోలీసులు 20, స్పెషల్ పార్టీ పోలసులు 4తో పాటు సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ నిమజ్జనకు తరలి వెళ్లాలని వివరించారు. పాములపాడు మండలంలోని ఎర్రగూడూరు సమీపంలో తెలుగు గంగా కాల్వలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు సిద్ధం చేశామన్నారు. నందికొట్కూరు, శ్రీశైలంలో 5రోజుల తర్వాత నిమజ్జన వేడుకలు కొనసాగుతాయని వెల్లడించారు. మిగతా మండలలో నేడు నిమజ్జన వేడుకలు కొనసాగించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా యువత అతివేగంతో ద్విచక్రవాహనాలు, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే చర్యలు తీసుకోక తప్పదన్నారు. పోలీసులు నిర్దేశించిన సమయం లోపే వినాయకుడి విగ్రహాలు క్రమ పద్దతిలో తరలి వెళ్లాలని తెలిపారు.

## గణపయ్య.. ఎప్పుడు వస్తావయ్యా..!

- : వినాయకచవితి ఉత్సవాలకు ప్రజలు దూరం
- : దశాబ్దాల కిందట జరిగిన దుర్ఘటన.. అనుమతి ఇవ్వని పోలీసులు

దేశవ్యాప్తంగా వినాయకచవితి ఉత్సవాల వేడుకలు అంబరాన్ని తాకుతుంటే బోజ్జ గణపతి రాక కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారంటే ఆశ్చర్యంగా ఉంది కదా..ఇది నిజం ఎక్కడో కాదు..నంద్యాల జిల్లాలోని డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి పట్టణంలో అనేక సంవత్సరాలుగా వినాయకచవితి వేడుకలకు దూరంగా ఉన్నారంటే నమ్మశ్యకం కావడం లేదా.. అయితే గత చరిత్రలోకి వెళ్ళాల్సిందే..



**ప్యాపిలి సెప్టెంబరు8 ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణంలో 2003 సెప్టెంబరు 2న జరిగిన దుర్ఘటన వల్ల నేటికి ప్యాపిలిలో వినాయక చవితి ఉత్సవాలపై నిషేదం కోనసాగుతోంది. ప్యాపిలిలో గతంలో జరిగిన వినాయక నిమజ్జనంలో జరిగిన హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. దళిత కాలనీలో ప్రతిష్టించిన విగ్రహన్ని గ్రామ వీదులలో ఊరేగిస్తుండగా అగ్రవర్ణాల వారు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రారంభమైన ఘర్షణ మొదటి ప్రపంచ యుద్దాన్ని తలిపించింది. పోలీసులు, ప్రజల మద్య జరిగిన తీవ్రస్థాయి ఘర్షణలో దుకాణాలు, బస్సుల అద్దాలు, పోలీసు వాహనాలు సైతం ద్వంసమయ్యాయి. అప్పటికి ఎస్పీ సంజయ్, కలెక్టరు అజయ్‌జైన్‌పై కూడ అందోళన కారులు రాళ్ళు వేయడంతో దిక్కుతోచని పరిస్థితులలో పోలీసులు జరిపిన కాల్పులలో పలువురు అభాగ్యులు మృత్యుఒడికి చేరుకున్నారు. సంఘటనకు సంబంధించి 187 మందిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు చేశారు. ఇటివలే ఆకేసు నుండి విముక్తి పోందారు. ఆనాడు జరిగిన దుర్ఘటన వల్ల నేటికి ప్యాపిలి వాసులు వినాయకచవితి వేడుకలకు దూరంగా..

2లో

## రిజిస్ట్రేషన్‌లో.. అవినీతి రాజ్యమా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎనీవేర్ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన చేశాడు. ఆ విషయంలో నకిలీ డాక్యుమెంట్లు ఉన్నట్లు తేలింది. ఆ విషయంపై పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయింది. కానీ సదరు సబ్ రిజిస్ట్రార్‌ను ఇంకా అదే కార్యాలయంలో కొనసాగిస్తున్నారు. వివాదం రేగిన మొదట్లో కొన్ని రోజులు సెలవుపై వెళ్లిన ఆయన తిరిగి విధుల్లో చేరారు. ఇక కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ గతంలో బేతంచెర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేశారు. ఈ ఏడాది జనవరి నెలలో అక్కడ ఒక అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. ఆ విషయంపై బేతంచెర్ల మునిసిపల్ కమిషనర్ బహిరంగ ప్రకటన ఇచ్చారు. సదరు రిజిస్ట్రేషన్ తప్పు అని ఆయన ప్రకటనలో పేర్కొనడంతో పాటు... సదరు రిజిస్ట్రేషన్ చెల్లదంటూ ఆయన పేర్కొన్నారు. ఇలా కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్లు తాజాగా అవినీతి వివాదాలలో ఇరుక్కున్నారు. వారిద్దరిని సబ్ రిజిస్ట్రార్లుగా కొనసాగిస్తున్నారు. ఇందులో ఆంతర్యం ఏమిటో అర్థం గాక ప్రజలు నానా విధాలుగా చర్చించుకుంటున్నారు. అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయడమా... లేదా బదిలీ చేయడం... అదీ కాదంటే మరో విధమైన చర్యలు తీసుకోవడం జరగడం సాధారణం. కానీ ఇక్కడ మాత్రం ఆ ఇద్దరు అధికారుల తప్పులపై బహిరంగంగా చర్చ జరుగుతున్న ఉన్నతాధికారులు మాత్రం వారికే మద్దతిస్తున్నట్లు... వారిద్దరిని అదే కార్యాలయాలలో కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయాల పైఅంతస్థులో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. ఈ అవినీతి విషయాలపై ఆయనకు సమాచారం లేదా.. సమాచారం ఉన్నప్పటికీ సదరు అవినీతిని ఆయన ప్రోత్సహిస్తున్నారా అనే ప్రశ్న విన్పిస్తోంది. ఇక కర్నూలు నగరంలోనే ఉన్న స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీకి ఈ అవినీతి విషయాలు తెలియవా.. తెలిసినా ఆమె స్పందించడం లేదా.. సదరు సబ్ రిజిస్ట్రార్లను అదే స్థానాలలో కొనసాగించడానికి గల కారణాలు ఏమిటి అనే ప్రశ్న అధికారుల పనితీరుకు మచ్చ తీసుకు వస్తున్నాయి.

## గణపయ్య..ఎప్పుడు వస్తావయ్యా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉన్నారు. దశాబ్దాల క్రితం జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని పోలీసు ఉన్నతాధికారులు ప్యాపిలి పట్టణంలో వినాయకచవితి ఉత్సవాలపై నిషేదం విధించారు. వినాయకచవితి వచ్చిందంటే చాలు వీధివీధిన పెద్ద పెద్ద గణేషుని విగ్రహలను పోటాపోటిగా ఏర్పాటు చేసి నిమజ్జనానికి హంగామాగా వెళ్లి గణపయ్యకు బైబై చెప్పేవారు. నేడు అటువంటి వాతావరణం మచ్చుకైన కానరావడం లేదు. బహిరంగంగా వినాయక విగ్రహల ఏర్పాటుకు అనుమతులు లేక పోవడం వల్ల గృహలలో చిన్న విగ్రహలకు పూజలు చేసి ఎటువంటి సందడి లేకుండ నిమజ్జనం చేసి పండను చేసుకుంటున్నారు. బొజ్జ గణపయ్య ప్యాపిలికి ఎప్పుడు వస్తావయ్యా అంటూ ప్రజలు ఎదురు చూపులు చూస్తూ గణనాధున్ని ఆర్తీగా ప్రార్థిస్తున్నారు. ఇప్పటికైన పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కనీసం వచ్చే ఏడాది వినాయక చవితి వేడుకల నిర్వహణకు అనుమతి ఇస్తారని ప్యాపిలి వాసులు ఆశిస్తున్నారు.

## బడి పిల్లలతో పని చేయించిన హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి

**– ఆర్‌యూఎస్ఎఫ్ , ఆర్‌పీఎస్ఎఫ్ నాయకుల డిమాండ్**

**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్08, ప్రభాతవార్త;** విద్యార్థులను భావితరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన గురువులే విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్‌యూఎస్ఎఫ్ , ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రఘునాథ్, ఆఫ్రిది డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మండలంలోని ఉరుకుంద గ్రామంలోన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విద్యార్థుల చేత పాఠశాల ఆవరణలో ఉన్న రాళ్లను మోయించడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు కూలీనాలీ చేసుకుని పడిన కష్టాలు తమ పిల్లలు పడకూడదన్న ఉద్దేశ్యంతో పాఠశాలలకు పంపుతున్నారన్నారు. ఇక్కడ పిల్లల చేత రాళ్లు మోయించే పనులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులతో పనులు చేయించిన హెచ్ఎంపై వెంటనే విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పాఠశాల ముందు ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్య, రామచంద్ర పాల్గొన్నారు.

**– హెచ్ఎం సునీతదేవి వివరణ:**

ఉరుకుంద గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్‌లో ప్రతి సోమవారం, గురువారం భక్తులతో నిండిపోతుందని, అందువల్ల పాఠశాల పరిసరాలు వంట చేసుకునే రాళ్లతో కట్టెలతో పేపర్లతో అపరిశుభ్రంగా ఉంటాయని హెచ్ఎం సునీతదేవి తెలిపారు. ఉరుకుంద దేవస్థానం వారికి చాలాసార్లు ఫిర్యాదు చేశామని, అయినా వారు పట్టించుకోలేదన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా స్వచ్ఛభారత్ కింద పాఠశాల పరిసరాలను శుభ్రం చేసే క్రమంలో గ్రౌండ్‌లో ఉన్న రాళ్లను తొలగించడం జరిగిందని ఆమె వివరణ ఇచ్చారు.

## విఘ్నేశ్వరస్వామి కళాకారులకు స్ఫూర్తి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః**

వినాయకచవితి పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కారా ్యలయం నందు వినాయకసా ్వమిని పూజించిన టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు హనుమంతరావు చౌదరి, అర్గనైజర్, సెక్రెటరీ లక్ష్మీపద్మ చౌదరి దంపతులు పూజలు నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర ్భంగా మాట్లాడుతూ విఘ్నేశ్వస్వామి కళాకారులకు స్ఫూర్తి. అంతే కాకుండా ఏవరైనా విఘ్నేశ్వరస్వామిని పూజించినా నాయకుడు అవుతాడు. ఆ నటరాజ పార్వతీ పరమేశ్వరుల కుమారుడు వినాయకుడు ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని కోరుకున్నారు. కర్నూలు నగరంలో వెలసిన వినాయక మండపాల వద్ద సాంస్కృతి సాంప్రదాయాలు ఉండేవిధంగా కళాకారులను ఉపయోగించుకొని కలలను ప్రదర్శించాలని విదేశీ సాంస్కృతి డ్రమ్స్ వాయిద్యాలు వాడకుండా సాంప్రదాయ వాయిద్యాలు కళారంగాల్లో పౌరాణిక సాంస్కృతిక కళారంగాల కళాకారులను ప్రోత్సహించాలని జానపదం, కోలాటం, సన్నాయి. మేళం వంటి సంగీతాన్ని వినియోగించాలని వినాయక చవితి సందర్భంగా ఎంతో మంది కళాకారులు జీవనాధారం పొందుతామని ఆశిస్తున్నారని కళాకారులను ఆదుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులను హనుమంతరావు చౌదరి కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో నక్క మృతి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః**

శనివారం రాత్రి ఓ గుర్తుతెలియని వాహనం నక్కని ఢీకొనడంతో అక్కడికక్కడే నక్క మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే దుద్యాల నుంచి కొక్కెరంచ గ్రామానికి వెళ్లె రహదారిలో కొత్తమాడుగుల సమీపంలోని వాటర్ ట్యాంకు సమీపంలో బ్రిడ్జి వద్ద ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో నక్క మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఫారెస్టు బీట్ ఆఫీసర్ రాంబాబు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని నక్క కళేభారాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరుకు తరలించారు. నక్క చావుకు గల కారణాలను పోస్టుమార్టం అనంతరం వెల్లడిస్తామన్నారు.

## కడుపులో ప్రేగులు అరుస్తున్న బాధితుల రక్షణలో పోలీసులు, మీకు జోహార్

**నంద్యాల, సెప్టెంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి**





పకృతి కన్నెర చేయడముతో విజయలవాడ జలవాడగా మారి పోయింది వారిని కాపాడటానికి రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖల యంత్రాంగము విజయవాడ చేరుకుని వారిని సురక్షిత ప్రాంతాలకు తరిలిస్తున్నారు. అదే సమయంలో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే వారి కడుపులు కూడా నిండాలి కదా కాని అక్కడికి వెళ్లి పోలీసులు అకలి కేకలు ఎవరికి వినపడలేదని తెలుస్తోంది. పూర్తి వివరాలోకి వెళ్లితే బంగాళాఖాతము ఏర్పడన తుపాన్ వల్ల బారీ అతి బారి ,కుండ పోత వర్షాలే రాష్ట్రాన్ని కుదిపేశాయి. అందులో అదికంగా విజయవాడను ముంచేత్తాయి దానితో ముఖ ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ పిలుపుతో రాష్ట్ర నపులమూలల నుండి యంత్రాంగ మంతా అక్కడకు చేరుకుంది. అయితే వరద బాదితులను రక్షణ వారి కర్తవ్యమే కాని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి వారి ఒంటిలో శక్తి కూడ ఉండాలి కదా కాని అక్కడ జరుగుతున్నద వేరు వారిని కాపాడటానిక వెల్లిన పోలీసు కాలేకడుపులతో పస్తులుంటూ వారికి రక్షణలో నిమగ్నము అవుతున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు. ఉమ్మడి అనంతపురము జిల్లాల నుండి వరద బాదితుల కళ్ల, కష్టాలు తుడవడానికి వెల్లిన పోలీసులకు చుక్కలు కనిపిస్తున్నాయి. బారీ వర్షాలకు వరదలతో అతలాకుతలమైన విజయవాడలో సహాయక చర్యలో బాగంగా విధులకు వెల్లిన పోలీసులు పరిస్థితి దయనీయంగా మారంది. ఇతర జిల్లాల నుంచి పోలీసులను విజయవాడకుద్యూలీకి వేశారు. ఇక్కడికి వెల్లిన పోలీసులకు తినెందుకు తిండి దొరకడము లేదని తెలుస్తోంది. తాగేందుకు కనీసము నీళ్లు కూడా లేవు కనీసము తమ గురించి అలోచించే వారే కరువయ్యారిన పలువురు పోలీసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు, అన ంతపురము జిల్లా నుంచి డ్యూటికి వెల్లిన పోలీసులు పలువురు తెలిపిన వివరాల మేరకు తమ పరిస్థితి భిక్షగాళ్లకంటే ఘోరంగా ఉందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 2వ తేదిన నుంచి విజయవాడకు వెల్లిన తమకు ఇంత వరకు రిలీవర్లను పంపలేదని వాపోయారు. తిండి ,నీళ్లు లేక కంటికి కునుకు లేక నరకము చూస్తున్నామని పలువరు కన్నీటిపర్వతమయ్యారు. రెండు రోజులు మాత్రమే వెల్లి రావాలని తమకు చెప్పారని 8రోజులు అవుతున్నా తమను వదిలేరా లేని బాదపతున్నారు. వరద బాదితులను ప్రతి ఒక్కరు మానవత్వంతో అదుకోవాల్సిందునిన అయితే కూడునీళ్లు, లేకుండా తాము ఎన్నాళ్లు పేవ చేయగలమని ప్రశ్నిస్తున్నారు. రెండు రోజుల డ్యూటి చేయాలని చెప్పడముతో కట్టు బట్టలతో వెల్లామని ఒక జత బట్టలతో ఎన్నాళ్లు ఉండగలమని ప్రశ్నిస్తున్నారు. స్నానాలు లేక బట్టలు లేక బురద నీటిలో తిరగి తిరగి కంపుకొడుతున్నామని తమపై తమకే అసహ్యము వేస్తోందని వాపోయారు. ఉమ్మడి రెండు జిల్లా పోలీసులు ఉన్నతాదికారు తమపై దయతలచి వెంటనే రిలీవర్లను పంపాలని డ్యూటిలో ఉన్న వారు కోరుతున్నారు.

## స్వర్గీయ సింగిల్‌విండో అధ్యక్షులు ప్రహ్లాదరెడ్డి సేవలు మరువలేనివి

**తుగ్గలి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన స్వర్గీయ ఉప్పర్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు ప్రహ్లాదరెడ్డి ప్రజలకు, వైసిపి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. ఆదివారం తుగ్గలిలో ప్రహ్లాదరెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా వైసిపి నాయకులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రహ్లాదరెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీదేవమ్మ మాట్లాడుతూ ప్రహ్లాదరెడ్డి మండల నాయకునిగా పేదప్రజల కోసం పార్టీలకు అతీతంగా ఎనలేని కృషి చేశారన్నారు. కోవిడ్ సమయంలో ఒకేవారంలో ప్రతాపరెడ్డి, ప్రహ్లాదరెడ్డిలు చనిపోవడం చాలా బాధాకరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు రమణారెడ్డి, విజయలక్ష్మి, మాజీ ఎంపిటిసి సావిత్రమ్మ, వైసిపి నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎద్దులదొడ్డి విజయ్ భూపాల్‌రెడ్డి, శాంతమ్మ, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సౌందర్య, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తికొండ పట్టణంలోని రెండు వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్08, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## కారుచోరీ కేసులో రెండవ ముద్దాయి అరెస్టు

**నందవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** కారు ఛోరి కేసులో రెండవ ముద్దాయిని అరెస్టు చేసినట్లు ఎమ్మిగనూరు రూరల్ సిఐ విక్రంసింహ నందవరం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 6న హలహర్వి-ధర్మపురం మధ్య టోల్‌గేట్ సమీపంలో కారు ఛోరి జరిగిందని ఆ కేసులో క్రైం నం.102/2024 యు/ఎస్ఈసి 309(4) బిఎన్ఎస్ మొదటి ముద్దాయి అనిల్ బిరాదార్‌ను గత నెల 10న గిలకసూగూరు క్యాంపులో గ్రామీణ గోడౌన్ సర్కిల్ నందు అరెస్టుచేసి అతని వద్ద నుండి చోరికాబడిన కారు నం.టిఎస్34టిబి 3005 మారుతీ సుజికి స్విఫ్ట్ డిజైర్ కారును స్వాధీనపరుచుకొని రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. అదే కేసులో రెండవ ముద్దాయి పరారీలో ఉంటూ బెంగుళూరు, మైసూర్, విజయపురాలకు వెళ్లి తప్పించుకుతిరుగుతున్నారు. ఆదివారం రాబడిన సమాచారం మేరకు రెండవ ముద్దాయి సంతోష్ హట్టి తండ్రి శ్రీశైల హట్టి ఎమ్మిగనూరు ఊరు బయట ఆధోని రోడ్డులో ఉన్న ఫైర్ స్టేషన్ వద్ద మధ్యాహ్నం1.15 గంటలకు అరెస్టుచేశామన్నారు. అరెస్టు కాబడిన వ్యక్తి సిరోల్ గ్రామం ముదోల్ తాలూక బాగల్‌కోట్ జిల్లా కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి అన్నారు. పోలీస్ నామ్స్ ప్రకారం ముద్దాయిని కోర్టు నందు హాజరుపరచడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్, హెడ్‌కానిస్టేబుల్ పరమేష్, పోలీసులు మల్లిఖార్జున, సుధాకర్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వెల్దుర్తి వాసి మృతి

**– విషాదంలో కుటుంబసభ్యులు, కాలనీవాసులు..**



**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామ సమీపంలో హైవేపై ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో వెల్దుర్తి వాసి రాము(28) అక్కడికక్కడే మరణించాడు. కుటుంబసభ్యుల వివరాల మేరకు వెల్దుర్తి పట్టణంలోని 5వ వార్డుకు చెందిన రాము ఎన్‌హెచ్ఏఐలో విధులు నిర్వహిస్తూ భార్య పిల్లలను పోషించు కునేవాడు. అయితే విధుల్లో భాగంగా ప్యాపిలి మండలం పొతుదొడ్డి గ్రామ సమీపంలోని హైవేపై క్రోస్లు పెడుతుండగా లారీ అతివేగంగా అతన్ని ఢీకొని అతనిపై ఎక్కి ముందుకు వెళ్లింది. దీంతో అతని చేయి, కాలు ఛిద్రమై రోడ్డంతా రక్తసిక్తమై అక్కడికక్కడే అతను మృతిచెందాడు. వినాయకచవితి పండుగ వేడుకల్లో ఉన్న కుటుంబసభ్యులు ఈ విషయం తెలుసుకొని తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. కాలనీవాసులు సైతం విషాదంలో మునిగిపోయారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## రామాలయంలో భజనలు

**– ఇస్కాన్ గురువులచే భజనలు.. హాజరైన మాజీ ఎంపిపి, ఉత్సవకమిటీ భక్తులు..**

**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త**

వినాయకచవితి వేడుకల సందర్భంగా స్థానిక రామాలయం వద్ద మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇస్కాన్ గురువులచే ఆదివారం రాత్రి భజన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఆ గణనా థుడిని స్మరిస్తూ, హరే రామ హరే క్రిష్ణ అంటూ భక్తి పారవశ్యంతో భక్తులు మునిగిపోయారు. ఆధ్యాత్మికంగా చేసిన కార్యక్రమంతో ఆ ప్రాంతమంలో ఒక ప్రశాంత వాతరవణం ఏర్పడింది. వినాయకునికి వారు ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని దీంతో అందరికి మేలు జరుగుతుందన్నారువ. వినాయక పండుగ అంటే భక్తిభావంతో భజనలు చేసి, అన్నదానం ఏర్పాటుచేసి, ప్రసాదాలు అందించాలన్నారు. నిమజ్జనం రోజున సైతం ప్రశాంత వాతావరణంలో భజనలు చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, శ్రీ విద్యానికేతన్ నిర్వాహకులు జి.రమణాచలం, హరినాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు అఖిల్‌గౌడ్, అభితేజగౌడ్, భక్తులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న సమాచార కమీషనర్

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్08, ప్రభాతవార్త**



అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు ఏపి సమాచార కమీషనర్ చావలి సునిల్ కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ ఈఓ పెద్దిరాజు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** మండలంలోని నందికుంట సమీపంలో వంతెన వద్ద ద్విచక్రవాహనం ఆటో ఢీకొని ముగ్గురికి గాయాలు అయిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడివేముల మండలంలోని కొరటమద్ది గ్రామానికి చెందిన ప్రసాద్, సుదర్శన్‌లు ఆత్మకూరు పట్టణానికి చెందిన షాహిద్‌లు కలిసి ద్విచక్రవాహనంపై సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలను దర్శించుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఆత్మకూరు మండలంలోని కొట్టాల చెరువుకు చెందిన ఆటో కొత్తపల్లి వైపు వెళ్తుండగా నందికుంట సమీపంలో ద్విచక్రవాహనం ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ప్రసాద్ అనే యువకునికి కాలు విరిగి తీవ్రగాయాలపాలయ్యాడు. ద్విచక్రవాహనంపై ఉన్న మరో ఇద్దరికి కూడ గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆటోలో వారిని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## మానవతవాదిగా నిలిచిన వెల్దుర్తి ఎస్సై

**– బాధితులకు ఆర్థికసహాయం చేసి ఆదర్శంగా నిలిచిన వెల్దుర్తి ఎస్సై..**



**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** పోలీస్ అంటే తప్పుచేస్తే దండించడమే కాదు కష్టం వస్తే ఆదుకుంటామని తెలియజేశారు వెల్దుర్తి ఎస్సై అశోక్ .గత రెండు రోజుల కిందట ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని రామళ్లకోట గ్రామంలో దాసరిపేట నివాసి పింజరి నడిపెన్నకు చెందిన మట్టిమిద్దె ఒక్కసారిగా కూలిపోయింది. అందులో కుటుంబసభ్యులు బయట ఉండగా ఇంట్లో నిద్రిస్తున్న పింజరి నడిపెన్న భార్య జైనాబీ మీద పై కప్పు మట్టి, దెంతలతో సహా పడింది. దీంతో ఆమెకి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. ఆమె రెండు చేతులు, రెండు కాళ్లు నడుముకు తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై అశోక్ స్పందించి బాధిత కుటుంబసభ్యులకు తనవంతుగా రూ.5వేలు ఆర్థికసహాయం అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. దీంతో మానవతవాదిగా మండల ప్రజల మన్ననలు పొందారు.

## వాడ వాడలా శ్రీ గణనాథుని ప్రతిష్టలు

**– ప్రజలందరికి మంచి జరగాలని ఆకాంక్ష**

**కోడుమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** శ్రీ వినాయక చవితి ఉత్సవాలు వాడ వాడలా వైభవంగా ప్రారంభం అయ్యాయి. నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో వినాయక భక్త మండలి నిర్వాహకులు శ్రీ వినాయక విగ్రహాలను వేద మంత్రోత్సరణల మధ్య ప్రతిష్టించారు. ఈ ఏడాది అంతా శ్రీ వినాయకుని ఆశీస్సులతో ప్రజలకు, రైతులకు అంతా మంచి జరగాలని వైసీపీ నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ అన్నారు. శనివారం పలు చోట్ల ఆశీనులైన వినాయక మండపాలను ఆయన సందర్శించి భక్తి శ్రద్ధలతో విశేషంగా పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆయనకు భక్త వినాయక మండలి సభ్యులు విక్రమ్ కుమార్‌ను శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది కూడా చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.

**నేడు నిమజ్జనం :** సోమవారం నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో ఆశీనులైన గణనాథునులను నిమజ్జనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భక్త వినాయక మండలి కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోడుమూరు సి.ఐ తబ్రేజ్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని చోట్ల గట్టి పోలీసు బందోబస్తును నిర్వహిస్తున్నారు.

## ఎస్ఐ చొరవతో రోడ్డుకు మరమత్తులు

**తుగ్గలి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

పోలీసులంటే శాంతిభద్రతలు కాపాడడమే కాకుండ ప్రజలకు తమవంతు సాయం చేయాలనే సేవాగుణం కలిగిన వారు ఉంటారని తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి చాటుకున్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని రైల్వే వంతెన వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడ్డాయి. అయితే ఆ గుంతలో వర్షపునీరు చేరి ప్రయాణికులకు, వాహనదారులకు ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. ఆ మార్గం గుండా ప్రయాణిస్తున్న భారీ వాహనాలు రెండురోజులకు ఒకటి గుంతల్లో పడి నిలిచిపోయేవి. దీంతో ప్రయాణం ఆమార్గం గుండా నరకంగా మారింది. భారీ గుంతల వల్ల వాహనదారులు, ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి రైల్వే వంతెన వద్ద ఏర్పడిన గుంతల మరమత్తులు చేపట్టాలని పలు పత్రికల్లో వార్త కథనాలు ప్రచురించినప్పటికీ రైల్వే, ఆర్అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం స్పందించకపోవడంతో రైల్వే వంతెన వద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు నరకయాతన తలపించిన రోడ్డుకు తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి స్పందించారు. రోడ్డు గుంతలను పూడ్చేందుకు పగిడిరాయి కొత్తూరు కాంట్రాక్టర్ శివరాముడు సహకారంతో రోడ్డుపై పడిన గుంతలను పూడ్చివేశారు. దీంతో ఎస్ఐ కృష్ణమూర్తిని పలువురు అభినందించారు.

## వరద బాదితులకు కూరగాయల సేకరణ

**కోడుమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఆకాల వర్షాలకు దెబ్బతిన్న విజయవాడ, గుంటూరు, బుడమేర ప్రాంతాల వాసులకు కోడుమూరు టీడీపీ శ్రేణులు 5 టన్నుల కూరగాయలను సేకరించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సేకరించిన కూరగాయలను ఇక్కడి నుంచి లారీలో వేసుకొని వాటిని విజయవాడకు తరలిస్తున్నామని టీడీపీ శ్రేణులు తెలిపారు. భారీ వర్షాలకు తలెత్తిన వరదతాకిడికి నష్ట పోయిన బాదిత కుటుంబాలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ శ్రేణులు కె.యి మల్లికార్జున గౌడ్, గోపాల్‌నాయుడు, ఎల్లప్పనాయుడు, బడెస్సా గౌడ్, బీరువాల లక్ష్మన్న, శ్రీనివాసులు, శంకరరెడ్డి, బ్రిటీష్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## దండాలయ్యా.. ఉండ్రాలయ్యా..

**– మండలవ్యాప్తంగా ఘనంగా వినాయక చవితి వేడుకలు**

**గడివేముల, సెప్టెంబర్08, ప్రభాతవార్త;** గడివేముల మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్టించారు. శనివారంనాడు వినాయక చవితిని పురస్కరించుకొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండి వంటలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి విఘ్నాలను తొలగించి సకల శుభాలు కలగాలని గణనాథులకు పూజలు నిర్వహించారు. ఆదివారంనాడు పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, స్లో బైక్ రేస్‌లు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గడివేములలోని శివాలయంలో వెలిసిన గణనాథునికి గడివేముల గ్రామ ప్రధాన అర్చకులు కొండూరి ఆదినారాయణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారంనాడు రాత్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తిరుపాడు గ్రామంలో గణపతి మండపంలో ఆదివారంనాడు నిర్వాహకుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. మండలవ్యాప్తంగా సోమవారంనాడు గణనాథుల నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలకేంద్రమైన గడివేములలో మంగళవారంనాడు నిమజ్జన కార్యక్రమం ఉంటుందని వినాయక నిర్వాహకులు తెలిపారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం

**గడివేముల, సెప్టెంబర్08, ప్రభాతవార్త;** త్రైత సిద్ధాంత భగద్గీత మరియు శ్రీ కృష్ణ జన్మాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం చేపట్టారు. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్యఆశీస్సులతో ఆదివారం గడివేముల మండలంలోని గ్రంధివేముల గ్రామం లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలన్నారు. దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటామన్నారు. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందూ దైవంగా గుర్తించాలని, ఊరిలోనే వారందరికీ తెలియజేసేందుకు ఈ ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11 రోజులపాటు చేసేవారని, చివరగా చవితిరోజున ఊరేగింపు చేసి ముగించేవారని ప్రబోధ సేవాసమితి సభ్యులు తెలిపారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షులు రామచంద్రుడు, కుర్వ శ్రీనివాసులు, రాఘవేంద్ర, రవి, కె.శ్రీనివాసులు, గోకారి, జగదీష్, సుజాత, హైమావతి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేపు యాగంటిలో బహిరంగ వేలాలు

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు ఈనెల 10వ తేదిన మంగళవారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలాలను ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు. ఈ వేలాలు గతనెల 28వ తేదిన నిర్వహించగా బొమ్మలు మరియు పండ్లు అమ్ముకునే హక్కును మీరాపురంకు చెందిన బి.గోపాల్‌రెడ్డి, ఐస్‌క్రీమ్ అమ్ముకునే హక్కును పాతపాడుకు చెందిన ఓ.మధుసూదన్ దక్కించుకున్నారు. కాగా ఆ వేలంపాటలో కొబ్బరికాయలు అమ్ముకునుటకు, తలనీలాలు మరియు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు కొరకు డిపాజిట్ కట్టుటకు ఎవరు ముందుకు రానందు వాటిని వేయిదా వేయడం జరిగింది. అయితే వీటికి ఈనెల 10వ తేది ఉదయం ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కావునా ఔత్సాహికులు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని ఈవో తెలిపారు. హెచ్చుపాటదారుడు వేలంపాట పూర్తయిన వెంటనే డబ్బు మొత్తంను చెల్లించాలని, ఇతర వివరాల కోసం ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రి బీసీకి ఆహ్వానం

బనగానపల్లెరూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాల్లో పాల్గొనాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని గణేష్ ఉత్సవ నంద్యాల జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి గణేష్ జ్ఞాపికతోపాటు ఆహ్వానపత్రికను అందజేశారు. అదే విధంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో బనగానపల్లె మండలంలో గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని దీనికి సహకరిస్తున్న మండల ప్రజలకు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు అలాగే రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ పార్లమెంట్ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరు శీనయ్య, టీచర్ నాగరాజు, సుబ్రహ్మణ్యం, కోడి నాగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం

**తుగ్గలి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు విజయవాడను ముంచెత్తడంతో జనజీవనం స్థంభించిన సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలోని ఆ గ్రామ టిడిపి నాయకులు మునియప్ప, రామచంద్ర, సర్పంచ్ సుజాతతో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి రూ.80వేలు ఆర్థిక సహాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్, టిడిపి కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్రకు అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మయ్యచౌదరి, కొత్తూరు శివరాముడు, మారెళ్ల మాజీ ఎంపిటిసితో పాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన సిసిరోడ్డు పనులు ప్రారంభం

**హొళగుంద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలోని బస్టాండ్ వద్ద మచ్చావలి దుకాణం నుండి శేషప్ప కాంప్లెక్స్ వరకు జడ్పి నిధుల ద్వారా నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, సింధువళం హనుమప్ప, భాష, ఫయాజ్, ఇస్మాయిల్‌లు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ జడ్పి నిధులు రూ.5లక్షలతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. గత వారం క్రితం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే విరుపాక్షితో ఆ రోజు భూమిపూజ చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే జడ్పి నిధుల ద్వారా మిగతా పనులు చేపడతామని వారు పేర్కొన్నారు.

## గ్రామాల్లో వెలసిన వినాయక విగ్రహాలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** మండలంలోని అయా గ్రామాల్లో శనివారం వినాయకచవితి సందర్భంగా వినాయక విగ్రహాలు వెలిశాయి. వినాయక మండపాలను విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేక పూజలతో అలంకరించారు. విగ్రహాల వద్ద ముందుగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి మండపాల వద్ద కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. సోమవారం వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు భక్తులు చెబుతున్నారు.

## సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర విన్యాసాలతో సాంస్కృతిక కార్యక్రమాలు

**పత్తికొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

27వ వార్షికోత్సవంలో భాగంగా సిద్ధార్థయూత్ ఆధ్వర్యంలో పట్టణంలో పాతపేట సిద్దాయబావి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కేరళ రాష్ట్ర విన్యాసాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు చిన్న, వై మధుబాబు, కరెంటు కందనాతి చెన్నయ్య, ఉరుకుందప్ప కుమారుడు వినోద్, చాకలి వీరేష్, శరత్, గుండు మహమ్మద్ జిలాన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుండి సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఎక్కడా లేని విధంగా తమ వినాయక మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్ధార్థ యూత్ నుండి కొంతమంది ఆదర్శంగా తీసుకుని రకరకాల గణనాథులను ఏర్పాటు చేస్తున్నారన్నారు. కుల, మత బేధాలు లేకుండా ప్రతిఒక్కరు వినాయక ఉత్సవాల్లో పాల్గొంటున్నారన్నారు. రాబోవు రోజుల్లో కూడా మరింత వైభవంగా గణనాథులను ఏర్పాటు చేస్తామన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణం నరేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వినాయకుడిని పూజించుకున్న సర్పంచ్ దీపిక : పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆదివారం దర్శించుకున్నారు. సర్పంచ్ కొమ్ముదీపికకు నిర్వాహకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈమె వెంట పలువురు వున్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య వృత్తి చట్టాలపై సదస్సు



**నంద్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఇండియన్ మెడికల్ అసోషియేసన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ ప్రొఫెషనల్ ప్రొటెక్షన్ అనుభంధ విభాగం ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ సమావేశం మందరంలో రాయలసీమ ప్రాంత వైద్యులకు వైద్యవృత్తి సంభందిత చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. రాష్ట్ర ఐఎంఏ ప్రొఫెషనల్ ప్రొటెక్షన్ మరియు వెల్ఫేర్ అనుభంధ విభాగం చైర్మన్ డాక్టర్.ఎన్.వి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సు ప్రారంభోత్సవంలో అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఐఎంఏ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ సమన్వయకర్తగా డాక్టర్. అనిల్‌కుమార్ నిర్వహణలో జరిగిన సదస్సులో భారతీయ శిక్షా స్మృతిలో వైద్య నిర్లక్ష్యనికి సంభంధించిన చట్టాలు వీటికి సంభంధించి వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుల గురించి ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, వైద్యులపై నిర్లక్ష్యం ఆరోపణలు రాకుండా తీసుకోవాల్సిన వైద్య పరమైన జాగ్రత్తలపై ఐఎంఏప్రొఫెషనల్ ప్రొటెక్షన్ విభాగం చైర్మన్ డాక్టర్ ఎస్.వి.ప్రసాద్,ఐఎంఏ ప్రొఫెషనల్ ప్రొటెక్షన్ భీమా విభాగం కార్యదర్శి డాక్టర్.జి.ఎస్.మూర్తి ఆసుపత్రులలో చికిత్స చేస్తున్న సమయంలో అనుకోకుండా విపత్తులు వచ్చినప్పుడు వైద్యులు వ్యవహరించాల్సిన తీరు గురించి డాక్టర్.మధుసూదనరావు, ఐఎంఏ ప్రొఫెషనల్ ప్రొటెక్షన్ భీమా గురించి వివరాలు ఆ విభాగం వైస్ చైర్మన్ డాక్టర.అనిల్‌కుమార్, వైద్య వృత్తిపరమైన న్యాయ సమస్యలు ఎదుర్కోవడానికి వృత్తి భీమా పాలసీ అవసరం గురించి ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్.వసుధ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన ఐఎంఏ మాజీ జాతీయ ఉపాధ్యాక్షులు డా.శ్రీహరిరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.త్యాగరాజరెడ్డి, డా.హరికుమార్‌రెడ్డి, డా.బాలమద్దయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి డా.సాయిప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.విజయబాస్కర్‌రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శిలు డాక్టర్.వసుధరాణి, డా.పనిల్‌కుమార్ అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

# 10న జిల్లాలో పంటల పరిశీలన

**దేవనకొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఏపి రైతుసంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జిల్లాలో పంటల పరిశీలన చేయనున్నట్లు రైతుసంఘం మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో ఏపి రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం,రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గిడ్డయ్యలు పాల్గొంటారన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్‌లో జూన్,జూలైలో కొంతమేరకు చిన్నపాటి వర్షాలకు రైతులు వేసుకున్న పంటలు ఉల్లి,మిరప,టమోటా,ఆముదం,వేరుశనగ,పత్తి,మొక్కజొన్న ,కొర్ర,వరి తదితర పంటలు అప్పటిలో కొంతమేరకు బాగానే ఉన్నాయన్నారు. కానీ ఈ మధ్యకాలంలో ఆగస్టు నెలలో దాదాపు 20రోజుల నుండి అధిక తుఫాన్లు,వర్షాల వల్ల రైతులు వేసుకున్న పంటలు దెబ్బతినడం జరిగిందన్నారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్ అధికారులతో పంటల పరిశీలన చేయించి రైతులు వేసుకున్న పంటలన్నింటికీ భీమా వర్తింపచేసి ఆదుకోవాలన్నారు. ఈ నెల 10న జిల్లా రైతుసంఘం బృందం కర్నూలు నుండి బయలుదేరి కోడుమూరు,గోనెగండ్ల, ఎమ్మిగనూరు,ఆదోని, ఆస్పరి, పత్తికొండ,దేవనకొండ ప్రాంతాల్లో పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నియోజకవర్గంలో బిజెపి బలపడాలి

**నందికొట్కూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నందికొట్కూరు నియోజకవర్గంలో బలపడాలని బిజెపి సీనియర్ నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవాలయంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు మున్సిపాల్టితో పాటు ఆరు మండలాలలో సభ్యత్వాలు, కమిటీలు చేసి జిల్లా కమిటీకి అంధివ్వాలని, సభ్యత్వం అంటే మన బిజెపి కుటుంబాన్ని విస్తరించుకోవడమేనని, దేశం కోసం, ధర్మం కోసం పాటుపడే పార్టీ బిజెపి అని కావున అందరు సంయుక్తంగా సభ్యత్వాలు పెంచాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడూరు రవికుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రుడు, జి.కృష్ణాయాదవ్, ఓబిసీ మోర్చా ఉపాధ్యాక్షుడు అశ్వినికుమార్,శ్రీకాంత్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**క్రిష్ణగిరి, సెప్టెంబర్7, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.వినాయక వి గ్రహ మూర్తులను ఉదయమే తీసుకొని ప్రతిష్ఠించారు.అనంతరం నారికేళ,గరక,ఫల పుష్పాదాలు,అరటి,మామిడి తోరణాలు కట్టి పిండి,వంటలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.భక్తులు తమకు విఘ్నాలు తొలగించి పనులు సక్రమంగా జరిగాలని వినాయకుడిని వే డుకున్నారు.అక్కడ హాజరైనా భక్తులకు అన్నపానాదులను సమర్పించారు.

# తప్పని ట్రాఫిక్ సమస్యలు..

**– పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**

**ఆదోనిలీగల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త;** రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. సంబంధిత ట్రాఫిక్ పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సకాలంలో ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదోని పట్టణంలోని మున్సిపల్ స్కూల్, నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లకు సంబంధించిన వేలాది మంది విద్యార్థులు ప్రధాన రోడ్లను దాటి వారి ప్రాంతాలకు చేరాల్సిన అవసరం ఉంది. రోషన్‌లాడ్జి, కళ్యాణిరెడ్డి హౌస్‌ల మధ్య విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. విద్యార్థులు పాఠశాలలు వదిలే సమయంలో వారి ఇళ్లకు చేరాల్సిన అవసరం ఉంది. వారు అవతలి రోడ్లను దాటి రావాలంటే మెయిన్ రోడ్లను దాటాల్సిందే. కానీ దాటాల్సిన సమయంలో ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఎలాంటి నియంత్రణలు చేయడం లేదు. దీంతో అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఏదేమైనా ప్రధాన కూడలిలో పోలీసులు తప్పనిసరిగా ఆ ప్రాంతంలో ఉండి వారివారి విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో విద్యార్థులకు, పాదాచారులకు, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సీఐ స్పందించి ఈ ప్రధాన కూడలిలో విద్యార్థులు పాఠశాలల నుంచి బయలుదేరే సమయంలోనూ లోపలికి వెళ్లే సమయంలోనూ అక్కడ బందోబస్తు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డీయస్పీ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వినాయకుడికి పూజలు నిర్వహించిన ఆలూరు ఎమ్మెల్యే తనయుడు చంద్రశేఖర్

**ఆలూరు రూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** ఆలూరులో పట్టణంలోని పలు కాలనీల్లో వినాయక మండపాల్లో కొలువుదీరిన వినాయకుడికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి తనయుడు చంద్రశేఖర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఈరన్న కొట్టాల, కోయనగర్ కాలనీల్లో ఉన్న వినాయకుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే ప్రజలు సుభిక్షంగా ఉండి అష్టఐశ్వర్యాలతో తులతుగాలని ఆయన కోరుకున్నారు. ఆయన వెంట వైసీపీ ఎంపిటిసి గుండయ్య, వరుణ్, గజ్జలప్ప, యువనాయకులు సోము, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కోడుమూరులో వరద బాదితుల సహాయార్ధకంకై ముందుకొచ్చిన సిపిఐ

**కోడుమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఆకాల వర్షాలకు దెబ్బతిన్న విజయవాడ,గుంటూరు,బుడమేరు ప్రాంతాలల్లో నష్టపోయిన బాదితుల కుటుంబాలను ఆదుకునేందుకు మేము సైతం అంటూ స్థానిక సిపిఐ పార్టీ ముందుకొచ్చింది. గత నాలుగు రోజుల నుంచి కోడుమూరు,గూడూరు మండల కేంద్రాలల్లో విరివిగా విరాళాల సేకరణ చేపట్టారు. ఆదివారం ఉదయం నుంచి కోడుమూరు పట్టణ పరిధిలోని ప్రధాన రహదారిల్లో సిపిఐ దాని అనుబంధ సంస్థలు కలిసి విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్బంగా మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ బాదితులను ఆదుకునేందుకు తాము సేకరించిన మొత్తాలను నేరుగా విజయవాడకు వెళ్లి బాదితుల కుటుంబాలకు అందజేస్తామన్నారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి అప్పన్న హస్తం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.క్రిష్ణ,శేషుకుమార్,ఎం.రాముడు,మాధవస్వామిలు పాల్గొన్నారు.

# వరద బాదితుల సహాయార్థం విరాళాలు సేకరణ

**– ఏపిఎం అంబమ్మ**

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** తుఫానులు, వరదలతో సర్వం కోల్పోయిన వరద బాదితులను ఆదుకునేందుకు విరివిగా విరాళాలిచ్చి సహకరించాలని వెలుగు ఏపిఎం అంబమ్మ పొదుపు మహిళలను కోరారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి పొదుపు మహిళ ఒక్కొక్కరు రూ.50ల చోపున ఆర్థికసాయ అందిచాలని ఆమె కోరారు. మానవతా ద ృక్పదజంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**మంత్రాలయం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు,ప్రజలు వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు.ముఖ్యంగా మాధవరం,రచ్చుమర్రి, మాలపల్లి,సింగరాజనహళ్ళి,వగరూరు,వి.తిమ్మాపుర ం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట, చెట్నహళ్ళి,రాంపురం,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. రచ్చుమర్రి గ్రామంలోని జమ్మయ్య మొరుసు యూత్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన అతిపెద్ద వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేముచేసే అన్నిపనుల్లో విఘ్నాలు తొలగించి విజయం చేకూర్చాలని వినాయకడిని వేడుకున్నారు.

# కౌతాళంలో స్పెషల్ శానిటేషన్



**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్08, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ చేపట్టారు. ఇందులో వైసీపీ మండల నాయకులు ప్రహ్లాద్ ఆచారి, సర్పంచ్ దినకర్ ఆధ్వర్యంలో అధికారులు సత్యన్న, పంచాయతీ కార్యదర్శి బి.శివప్ప దగ్గరుండి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. దోమకాటుకు గురికాకుండా రాత్రివేళల్లో దోమతెరలను వాడాలన్నారు.

# వరదబాధితులకు అండగా ముగతి గ్రామ ప్రజలు

**నందవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వరద ప్రమాదాల్లో మునిగిన గ్రామాల వరదబాధితులను ఆదుకునేందుకు మండల పరిధిలోని ముగతి గ్రామ ప్రజలు తమ వంత బాధ్యతగా ముందుకొచ్చారు. స్థానిక ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు బుడమేరు, విజయవాడ గుంటూరు ప్రాంతంలో వరద ముంపుతో ప్రజలకు ఆదివారం గ్రామంలో టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్, టిడిపి ఉపాధ్యక్షులు భార్గవ్ యాదవ్ తిరుగుతూ వరదబాధితులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు, డబ్బు ప్రజల ద్వారా సేకరించారు. అయా ప్రాంతాల్లోని ప్రజలను వరద తీవ్రంగా కలిసి వేసిందని అందుకే తమ గ్రామ ప్రజల సహాకారంతో తమవంతు బాధ్యతగా ముందుకొచ్చామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎల్ఎల్‌సి డిసి ప్రసిడెంట్ కొండారెడ్డి, మాజీ సర ్పంచ్ బాలరాజు, ఉప సర్పంచ్ తాయన్న, రామూర్తి, అర్జున్, అక్బర్ బాషా, చింతకాయల గోవిందు, శ్రీను, ఎస్బీఐ బిసి పాయింట్ హాజి మల్లన్ బాబు, బోయ గోపాల్, గుగ్గిరి నరసింహులు, నరసన్న, కడబూరి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఊరురా కొలువుదీరిన గణనాధులు...

**వెలుగోడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి ఊరిలో ముస్తాబైన మండపాలలో గణనాధులు కొలువుదీరారు. వెలుగోడు పట్టణంలో యువత వీధి వీధినా ఏర్పాటుచేసిన గణనాధులకు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. దీంతో మండపాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పార్వతి పరమేశ్వరుల కుమారుడు నినాయకుని పుట్టినరోజును వినాయకచవితిగా జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో వినాయకచవితి ఒకటి. ఏదైనా శుభకార్యం తలపెట్టినప్పుడు ముందుగా కొలిచేది వినాయకునికే. తలపెట్టిన శుభకార్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా అవాంతరాలు లేకుండా సవ్యంగా కొనసాగుతుందన్న నమ్మకంతో గణనాధుని కొలుస్తారు. ఇక వెలుగోడు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కలిపి మొత్తం 76 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈగణనాధులు మూడు రోజుల పాటు భక్తులతో ప్రతే ్యక పూజలు అందుకొని మూడవ రోజు అంగరంగవైభవంగా నిమజ్జనానికి తరలివెళ్తాయి. ఎస్ఐ విష్ణు నారాయణ హిందూ ముస్లీం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించి నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా జరుపుకునేలా అన్ని చర్యలు చేపట్టారు. వెలుగోడు పట్టణంలో 39, బోయరేవులలో 9, గుంతకందాల 3, రేగడగూడూరు 5, వెల్పనూరులో 6, అబ్దులాపురంలో 4, మాధవరం 3, మోత్కూరు 4, తిమ్మనపల్లె 1, విగ్రహాలను అయా ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజలు

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండలంలో వినాయక చవితి వేడుకలు భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విఘే ్నశ్వరునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. వినాయక మండపాల దగ్గర భక్తులు ఉదయం సాయంకాలం సమయాల్లో వినాయక నామస్మరణతో మారుమోగాయి. మండలంలోని సంతజూటూరు గ్రామంలో విఘ్నేశ్వరుని మండపం వద్ద పిల్లలు, పెద్దలు భజనలు చేస్తు ఆటపాటలతో సందడి చేశారు. మండలవ్యాప్తంగా 72 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని నేడు జరిగే వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తమ పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అన్ని గ్రామాల్లో పర్యవేక్షిస్తారని బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. 25 మంది ప్రత్యేక పోలీస్ సిబ్బంది వచ్చారన్నారు.

# ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహకారం



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అత్యంత ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు 23 ఆర్థిక సహకార పంపిణి మరియు పొలిమేర వేణుగోపాల్ కామాక్షమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ప్రతిభా పురష్కారాల పంపిణి చేయడం జరిగింది. కర్నూలు పట్టణంలో 14 మంది అత్యంత ప్రతిభ కనబరిచిన వివిధ రంగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాలను గోల్డ్ మెడల్స్‌ను అవోపా కర్నూలు ద్వారా అందజేయడం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షులు మేడా వెంకట సురేష్, సెక్రెటరి జివి మురళీకృష్ణ, కోశాధికారి మెడా పురుశోత్తమ్, కన్వీనర్ ఎం నాగేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, వెంకటప్రసాద్, నరసింహులు, హరినారాయణ, అజయ్ కుమార్, విజయ్‌కుమార్, రమణయ్య, కొండయ్య, సుబ్బయ్య, జవహర్‌బాబు, గురుప్రసాద్, మహిళా విభాగానికి చెందిన అధ్యక్షురాలు అనిత, శోభ అదిలక్ష్మీ, రాధిక, శైలజ, లావణ్య మొదలగువారు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అవోపా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు డా.కొశెట్టి ప్రభాకర్, వారి సతీమణి ఆళ్లగడ్డ మహిళా విభాగపు అధ్యక్షురాలు సుమతి సుజాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో 72 మంది ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు రూ.10,92,000లు ఆర్థిక సహకారం అందజేయడం జరిగింది.

# గణపతి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం

**వెలుగోడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని గణనాధుల మండపాల వద్ద అయా కమిటీల సభ్యులు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. గాంధీనగర్ మెయిన్‌రోడ్డులో ఉన్న గణనాధుని మండపం వద్ద వంశీధర్ నర్సింగ్‌హోం యాజమాన్యం డా.శివరామిరెడ్డి, డా.పద్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వినాయకుడికి పూజలు నిర్వహించి ఈయన తన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో ముక్కమల్ల భాస్కర్‌రెడ్డి, ముక్కమల్ల జయరామిరెడ్డి, డా.రమా తుససి, డా.లింగారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో సమస్యను పరిష్కరిస్తాం

**– బాలికల పాఠశాలలో గదుల కొరత మౌలిక వసతుల పై ఉపాధ్యాయులతో చర్చించిన బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోని పలు సమస్యల పై, మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారమయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులతో కలిసి మౌలిక వసతులను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరిశీలించారు. బాలికలకు మౌలిక వసతులు అవసరమైనంతలేవని అదే విధంగా తరగతి గదులు కూడా మరిన్ని అవసరం ఉన్నాయని పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బీసీ రాజారెడ్డి స్వయంగా పాఠశాలకు వెళ్లి అక్కడ నెలకొన్న పలు సమస్యల పై అలాగే మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన ్న సమస్యలను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పిస్తామని బీసీ రాజారెడ్డి తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమయ్యే మౌలిక వసతుల కల్పన కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. వినాయక చవితి పండుగ రోజు బొజ్జ గణపయ్యకు అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు అందజేయడం జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల్లో కొలువుదీర్చిన వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయక కమిటీ సభ్యులకు సీఐ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో డాక్టర్ కిరణ్ కుమార్, లైన్ఇన్‌స్పెక్టర్ నాయక్, రామకృష్ణ, సుబ్బ శేఖర్, గౌతమి, పట్నం సువర్ణమ్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన ఐటీ కోఆర్డినేటర్ బోయ రంజిత్ ఆధ్వర్యంలో కుమార్ విరాళాల సేకరణ

**ఆలూరు రూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:**

జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు ఆలూరు పట్టణంలో జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ రంజిత్ కుమార్, ఆ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ఆలూరులో విరాళాలు సేకరించారు. విరాళాల ద్వారా వచ్చిన నగదును సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తామని రంజిత్ కుమార్ తెలిపారు. పార్టీలకు అతీతంగా విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఛత్రపతి, ఉపాధ్యాకులు శేఖర్, మున్నా, యశోద తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపతులు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలో వాడవాడలా కొలువుదీరి భక్తులచే పూజలు అందుకున్న బొజ్జ గణపతులు.శనివారం వినాయ చవితి పండుగ సంధర్బంగా పట్టణ గ్రామీణ అనే తేడా లేకుండా పట్టణంలో 82, గ్రామాలలో వందల సంఖ్యలో మండపాలలో వినాయకులు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్, జమ్మిచెట్టు వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారిని ఉదయం నుండే భక్తులు, నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కులమతాలకు అతీతంగా యువతి యువకులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. వినాయ కమిటీ నిర్వాహాకులు భక్తులకు ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు.

# వీధివీధిన వెలసిన వినాయకుడి విగ్రహాలు

**అయాగ్రామాలకు చెందిన ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**పగిడ్యాల, సెప్టంబరు 8, ప్రభాతవార్త :** వినాయచవితి పండుగ సందర్భగా పగిడ్యాల మండలంలో వీధివీధిన వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు, పిన్నలు సహితం వినాయకుడికి కాయకర్పూరం సమర్పించి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధగ్రామాలలో వినాయక చవితి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో 85 వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని నెహ్రూనగర్, పిక్రెపాగటూరులో 19, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, గ్రామాలలో 14, అంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె గ్రామాలలో 12, పగిడ్యాల, పాలమర్రి గ్రామాలలో 18, లక్ష్మాపురంలో 2, పడమర ప్రాతకోటలో 12, తూర్పు ప్రాతకోట 1, ఎం.గణపురం, ఎన్.గణపురం గ్రామాల్లో 3 వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. అయాగ్రామాల ప్రజలు వినాయకులకు భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు చేశారు. పగిడ్యాల మండలంలో 85 వినాయకుడి విగ్రహాలను అయాగ్రామాలకు చెందిన వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ ఆయాగ్రామాల ప్రజలు భక్తిశ్రద్దలతో సోమవారం సాయత్రం వినాయకుడి విగ్రహాలను నిమజ్జన్నం చేయాలనీ, ఈనేథ్యంలో మధ్యసేవించి వినాయకుల విగ్రహాల ఊరేగింపులో ఇబ్బంది కల్గించరాదన్నారు. అదేవిధంగా ఊరేగింపులో చిన్నపిల్లలను దూరంగా వుండేవిధంగా సూచుకోవడంతోపాటు డీజేలు ఉపయోగించరాదనీ,భక్తిశ్రద్దలతో వినాయకులను నిమజ్జన్నం చేయాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయా గ్రామాలకుచెందిన ప్రజలకు ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి సూచించారు.

# వరద బాధితులకు అండగా నిలబడదాం

**ఆదోని, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** వరద బాధితులకు ప్రతిఒక్కరు అండగా నిలబదామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం పట్టణంలో ప్రజల నుంచి విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు సూరి,గౌస్,నాయకులు నాగరాజు,శశిధర్,యశ్వంత్,మోమిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం జనసేన విరాళాల సేకరణ

**ఆలూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల కోసం జనసేన నాయకులు విరాళాల సేకరణ చేపట్టారు. ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు ఆదివారం జనసేన పార్టీ ఐటి కోఆర్డినేటర్ బోయ రంజిత్‌కుమార్,ఆలూరు మండల అధ్యక్షుడు చత్రపతిలు ఆలూరు పట్టణంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు ప్రతిఒక్కరు అండగా నిలవాలన్నారు. విరాళాల రూపంలో అందిన నగదును సిఎం రిలీఫ్‌ఫండ్‌కు అందచేస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా విజయవాడ వరద బాధితులకు సహాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఆలూరు మండల ఉపాధ్యక్షులు శేఖర్,నాయకులు మున్నా,యశోద్,మునీర్,రంగస్వామి,భాషా,పంపాపతి,లింగ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**:- వినాయకుడి పూజలో వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని ప్రజలు,రైతులు సంతోషంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని కోయనగర్ నందు వరసిద్ధి వినాయక రాయల్ యూత్ కరెంటు నాగరాజు,బాలు,గాదిల ఆహ్వానం మేరకు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుడి కృప అందరికీ ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వినాయక మిత్రమండలి బృందం తీర్థప్రసాదాలు అందచేసి శాలువా,పూలమాలతో సన్మానించారు.

# వరద బాధితులకు రూ.4లక్షల94వేల ఆర్థిక సాయం

**దేవనకొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల కోసం టిడిపి,జనసేన పార్టీల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించగా మండల వ్యాప్తంగా రూ.4లక్షల94వేలు విరాళాలు సేకరించినట్లు టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ తెలిపారు. ఈ విరాళాలు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌కి అందచేశారు. కర్నూలు పార్లమెంటరీ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గుండ్లకొండ రామదాసుగౌడ్ రూ.50వేలు,వెంకటసాయి ట్రేడర్స్ రూ.50వేలు,కుంకనూరు గ్రామం రూ.33వేలు,సాయిగణేష్ ట్రేడర్స్ రూ.20వేలు,చెల్లెల చెలిమిల నాగేంద్రగౌడ్ రూ.20వేలు సహాయం అందించడం జరిగిందన్నారు. విరాళాలు అందచేసిన టిడిపి, జనసేనతో పాటు విరాళాలు అందించిన వారందరికి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటరీ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రాందాస్‌గౌడ్, టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,రామరావు నాయుడు,ఆకుల వీరేష్,మలకన్న, మల్లికార్జునగౌడ్,మల్లెపల్లె రంగడు,మల్లయ్య,రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు భాస్కర్,చిన్నరామప్ప,జనసేన నాయకులు జగదీష్, ఉచ్చీరప్ప,మక్బుల్,రామాంజినేయులు,గోవిందు,టిడిపి నాయకులు సుధాకర్, రామాంజినేయులు, విజయ్‌గౌడ్,కృష్ణ,శివన్న,లక్ష్మన్న,గోవిందు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఊరువాడల్లో వెలిసిన వినాయకుడు....

**– విశేష పూజలందుకున్న గణనాథులు**



**మిడుతూరు, సెప్టెంబర్08, ప్రభాతవార్త;** శుక్లాం బరదరం... విష్ణు శశివర్ణ చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయే సర్వవిగ్నోప శాంతయే పగజ అనన పద్మార్తం గజానన మహర్నిశం అనేక దంతం భక్తానం ఏకదంతాము పాస్మాయే. ఏకదంతాము పాస్మయే, ఇలా ప్రతి పని ప్రారంభంలో గణనాధుని పూజించి పనులు మొదలు పెట్టడం ఆనవాయితీ. ఎలాంటి ఆటంకాలు విఘ్నాలు కలగకుండా ముందుకు పోతాయి. ప్రతి యేడాది ఊరువాడల్లో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజించి అనంతరం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడం సాంప్రదాయం. అదేవిధంగా ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క రోజు వినాయకుని నిమజ్జనాలు జరుగుతుంటాయి. వినాయకుని విగ్రహ ప్రతిష్ట పండగ దాదాపు ప్రతి యేడాది 20 రోజులపాటు కొనసాగుతూనే ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో కులాలకు అతీతంగా విగ్రహాలను ఏర్పాటు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మండలకేంద్రమైన మిడుతూరుతో పాటు వివిధ గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. మిడుతూరులో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, చిన్నమౌలాలి, లక్ష్మినారాయణ, చాంద్‌బాషా, తిరుపాలుతోపాటు పలువురు వీధుల్లో వెలిసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.

# దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించాలి

**పగిడ్యాల, సెప్టంబరు 8, ప్రభాతవార్త** బారీవర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను వివరాలను మండల వ్యవసాయ అధికారులు నమోదు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనీ నందికొట్కూరుసిపిఎం డివిజన్ నాయకులు పి.పక్కీర్‌సాహెబ్ , గోపాల కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో ఆదివారం సిపిఎం మండల కమిటీ సమావేశం గందం ఉశేనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా మొకజొన్న, కంది, వరి, పత్తి, పచ్చిమిర్చి రైతులు సాగుచేశారనీ, అయితే భారీగా కురిసిన వర్షాల వల్ల పంటలు నీటిలో మునిగిపోయాయన్నారు. నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు రూ. 50,000లు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అదేవిధంగా కూలిపోయిన మట్టిమిద్దెల బాధితులకు పక్కాగృహాలు మంజూరు చేయాలనీ, నష్టపోయిన రైతులకు రబీ సీజన్‌లో ఎరువులు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలనీ,రైతుల రుణాలు మాఫీచేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుంపుల త్యాగరాజు, మదులత, మద్దమ్మ, దానమ్మ, తదితరులు పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ZAREENA BEGUM (Old Name), R/o. Flat No 302, Madina Complex, VaddeGeri, Park Road, Kurnool, Kurnool District, (A.P) hereby declare that I have changed my name as "SHAIK ZAREENA BEGUM" (New name) W/o. MOHAMMED YAHIYA.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# తప్పులతడకగా భూముల రీ-సర్వే..!

- అడంగల్‌లో తప్పుగా నమోదైన వివరాలు
- రైతులకు రాని ఆన్‌లైన్ అడంగల్,1బి
- బ్యాంకు ఋణాలకు నోచుకోని రైతులు
- ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతుల ఆవేదన
- భూ సమస్యలు పరిష్కరించాలంటున్న అన్నదాతలు



**మంత్రాలయం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
గత వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే పథకం రైతులకు మేలు చేయకపోగా పలు సమస్యలు తెచ్చిపెట్టింది. రెవినూ ్య అధికారులు భూముల రీ-సర్వేను తప్పులతడకగా చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల పొలాల విస్తీర్ణం సమస్యలు, ఆన్‌లైన్ అడంగల్ వివరాలు రాకపోవడంతో మండలంలోని రైతులు ఏమిచేయాలో తెలియక ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా మండలపరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఈ భూముల రీ-సర్వే అధికారులు తప్పులతడకగా చేశారు. గ్రామంలో 1300 మంది రైతులకు చెందిన సుమారు 4462.63 ఎకరముల భూమిని రెవిన్యూ అధికారులు రీ-సర్వే చేశారు. అయితే ఇందులో 50 శాతం అనగా 600 మంది రైతులకు చెందిన భూముల వివరాలుతప్పులతడకగా నమోదయ్యాయి. కొన్ని సర్వేనంబర్ల భూములకు జాయింట్ ఎల్‌పిఎం నంబర్‌లు కేటాయించడంతో ఆ రైతులకు చెందిన భూముల ఒరిజినల్ ఆన్‌లైన్ అడంగల్, 1బి ఫారాలు రావడం లేదు. ఇందులో సం.నం 249, 252, 253, 254 తదితర భూములకు జాయింట్ ఎల్‌పిఎం నంబర్‌లు కేటాయించారు. గ్రామానికి చెందిన రైతులందరూ మంత్రాలయంలోని ఏపిజిబి, కెనరా, ఎస్‌బిఐ, కర్ణాటక బ్యాంకు, బ్యాంక్‌ఆఫ్ బరోడాలలో పంట పొలాలపై విరివిగా ఋణాలు తీసుకున్నారు. రైతులు ఈ బ్యాంకు ఋణాలు తీసుకోవాలన్నా, ఋణాలను రెన్యువల్ చేసుకోవాలన్నా బ్యాంకు అధికారులు ఒరిజినల్ ఆన్‌లైన్ అడంగల్, 1బి ఫారాలు అడుగుతున్నారు. ఆన్‌లైన్ అడంగల్, 1బిలు ఒరిజినల్ రాకపోవడంతో బ్యాంకు ఋణాలు తీసుకోవడానికి రైతులు నోచుకోవడం లేదు. తద్వారా ఏమిచేయాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ ఆన్‌లైన పంటల ఆధారంగానే రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్, పంటనష్టం తదితర సంక్షేమ పథకాలను రైతులకు ప్రభుత్వం అమలు చేస్తుంది. రెవిన్యూ అధికారులు భూముల రీ-సర్వేను తప్పులుగా చేయడంతో రైతులు సంక్షేమ పథకాలకు కూడా దూరమవుతున్నారు. అయితే రైతులు సాగుచేసిన భూముల విస్తీర్ణానికి ఆన్‌లైన్‌లో ఉన్న విస్తీర్ణానికి పొంతన లేకపోవడంతో మా కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు తీవ్ర ఆవేదన చె ందుతున్నారు. ఈ గ్రామంలోనే కాకుండా మండలంలో రీ-సర్వే పూర్తిచేసిన అన్ని గ్రామాల్లోని రైతుల సమస్యలు ఈ విధంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రీ-సర్వే తప్పులను అధికారులు సవరించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మహిళా హత్య కేసులో 5 మంది అరెస్టు..!



**నందికొట్కూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
పట్టణంలోని మారుతినగర్‌లో ఈ నెల 6వ తేదీ హత్యకు గురైన పింజరి శాలుబి (41) హత్య కేసులో అయిదు మందిని అరెస్టు చేసినట్లుగా ఆత్మకూరు డియస్పీ ఆర్.రామాంజీనాయక్ తెలిపారు. ఆదివారం స్తానిక సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు 2015 జూన్ 18న పింజరి శాలుబి ఆమె స్నేహితురాలు రేష్మ కలిసి వడ్డే లక్ష్మీనరసింహా ఆలియాస్ చందు తండ్రి గజేంద్రను బండరాయితో కొట్టి చంపారని అప్పట్లో కేసు నమోదు చేశామని డియస్పీ తెలిపారు. అప్పటి నుండి పగ పెంచుకున్న లక్ష్మీనరసింహా (చందు) తన స్నేహితులు ఎ2 సగినేల వెంకటరమణ, ఏ3 మనోజ్‌కుమార్, ఏ4 పాలమర్రి స్వాములు, ఏ6 అన్నయ్యగారి వెంకటేశ్వర్లు మరియొ బాల నేరస్తుడు కలిసి పింజరి శాలుబీని హత్య చేసేందుకు పథకం వేసి పై వారందకు కలిసి శాలుబి ఇంటికి వెళ్ళి చెక్క తలుపులను పగులగొట్టి లోనికి ప్రవేశించి ఆమె కొడుకు మౌలాలిని భయపెట్టి శాలుబిని గొడ్డలితో మరియు నాటు తుపాకులతో దాడి చేసి హత్య చేశారని డియస్పీ తెలిపారు. ఆమె కుమారుడు మౌలాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రూరల్ సి.ఐ.టి.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిందుతుల కోసం గాలింపు చర్యలు చేపట్టి రెండు రోజులలోని ముద్దాయిలైన అయిదు మందిని 8వ తేదీ కర్నూలు రోడ్డులోని వై.యస్.ఆర్.జంక్షన్ వద్ద ఆదివారం అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు నాటు తుపాకులు, గొడ్డలి స్వాధీన పరుచుకున్నట్లుగా ఆయన తెలిపారు. ముద్దాయిలను 24 గంటల్లోనే అరెస్టు చేయడంలో తీవ్రంగా కృషి చేసిన సి.ఐ. టి.సుబ్రమణ్యం, ఎస్సైలు తిరుపాలు, లక్ష్మినారాయణ, ఓబులేషు, అలాగే హోంగార్డులను జిల్లా ఎస్పీ అభినందించారని డియస్పీ తెలిపారు.

## నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
ఈ నెల 9వ తేదీన నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీరించే పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి సంభంధిత అధికారులు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆమె తెలిపారు.

## ప్రభాతవార్తకు స్పందన

– ఆలూరులో అస్తవ్యస్తంగా ట్రాఫిక్ పై స్పందించిన ఎస్ఐ నరసింహులు




**ఆలూరు రూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:**
ఆలూరులో హోళగుంద, ఎల్లార్తి వెళ్లి రహదారిలో ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా డ్రైవ్ చేస్తూ మరియు ప్రయాణికులకు, విద్యార్థులకు అడ్డంకులు కలుగుస్తున్నారంటూ ఈనెల 4వ తేదిన ఆలూరులో అస్తవ్యస్తంగా ట్రాఫిక్ కథనం ప్రభాతవార్తలో ప్రచురితమైన విషయం పై ఆలూరు ఎస్ఐ నరసింహులు ఆదివారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ మరియు లైసెన్స్, ఇన్సూరెన్స్‌లతోపాటు పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోరాదని అలాగే హోళగుంద- ఎల్లార్తి రూట్‌లో ఒక క్రమబద్ధంగా ఆటోలు పెట్టుకోవాలని అలాగే ప్రయాణికులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాకాదని రూల్స్ అతిక్రమిస్తే వాహనాన్ని సీజ్ చేస్తూ మరియు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ నరసింహులు ఆటో డ్రైవర్లకును హెచ్చరించారు.

## పక్రృతి కన్నెర చేస్తే కోట్లు సంపాదించిన మిగిలింది చెత్త బండే?



**నంద్యాల, సెప్టెంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి**
మనం బ్రతికినంతా కాలం ఇది నాది. అదినాది అంటు కోట్లు కూడబెట్టి తన వారసులకు ఇవ్వాలని తాపత్రయ పడతుంటాము కాని విధి వక్రీకరించి పకృతి కన్నెర చేస్తే ఇదుగో ఇలా చెత్త బండిలోలో వెళ్లాల్సి వస్తుందడోయ్. బంగాళాఖాతములో ఏర్పడిన అల్ప పీడనము వ్ల రాష్రట వ్యాప్తంగా కురిని బారి అతిబారీ, కుండ పోత వర్షాలకు విజయవాడలోసనేఐ బుడమనేరు ఉప్పొంగము డముతో విజయవాడ జలవాడగా మారింది. దీనితో అక్కడున్న భవంతులు, కారు, కోట్లు పెట్టి కట్టించిన భవంతులు వరదల మయం అయ్యాయి. చివరకు తమ ప్రాణాలు కాపాడుకునేందుకు అర్ధనాధాలు చేశారు. దీనితో రాష్ట్రంలో అదికారి సిబ్బంది మొత్తం జలవాడ చేరుకున్నారు. వారిని కాపాడటానికి కేంద్ర భలగాలు, మిలటరీ, ఇతర బలగాలు రంగప్రవేషము చేశారు. కోట్లు పెట్టి నిర్మించుకున్న భవతుల్లో నిత్యము విలాసవంతమైన జీవితాలు గడిపే వారంతా ఒక్క సారిగా రోడ్డు బడ్డారు, దీనితో కూటికి లేని వాడు, కోట్లు గడించిన వారిని సైతము చివరకు మున్సుపాల్టి చెత్త బండిలో తీసుకువెళ్లుతున్నారు. ఇదేనండి విధి వక్రీకరిస్తే ఓడలు బల్లు అవుతాయా బళ్ల ఓడలు అవ్వడము ఇదే అందకు మీరు స ంపాదించిన కోట్లుల్లో కొంత మేరకు అయిని ఇతరుకలు సహాయం చేయ్యడము నేర్చుకోవాలనే ఈశీర్శిక ఇస్తున్నాము.

# విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు కదలిరండి

: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు
: నియోజకవర్గ స్థాయిలో సమావేశానికి హజరైన తెలుగు తమ్ములు
: భారీ విరాళంను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందిద్దాం



**ఆత్మకూరు, సెప్టెంబర్08, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ఆదుకునే విదంగా ముందుకు వెళ్లాలని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని కొండా గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మహనంది, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు, శ్రీశైలం, సున్నిపెంట ప్రాంతాల నుంచి బూత్ ఇంచార్జీలు, కన్వీనర్లతో పాటు పలువురు సీనియర్ నాయకులు హజరైయ్యారు. అనంతరం ఎంఎల్ఏ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని విజయవాడ ప్రాంతంలో వరదలో చిక్కుకోని ఎంతో మంది ప్రజలు జలవిలయంలో నష్టపోయారని గుర్తు చేశారు. ఇలాంటి వారికి సహాయం అందించేందుకు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు కదలి రావాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి భారీగా విరాళం అందించే విదంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. స్టేజిపైన కొందరు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున్న విరాళం, చెక్కులు అందజేశారు. వరద బాధితుల సహాయ నిధి విరాళాలు అందించిన వారికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గ స్థాయిలో వరద బాధితుల ఆర్థిక సహాయం అందించేందుకు విరాళాల సేకరణలో నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యం చేయకుండా ముందుకు వెళ్లే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో శ్రీశైలం నియోజకవర్గంను మొదటి స్థానంలో నిలిచే విదంగా విరాళంను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త సీనియర్ నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, ఆత్మకూరు మేయర్ మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, కురుకుంద గ్రామ సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి, స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పప్పిల్‌మున్నా, సామాజిక వేత్త మైనార్టీ సీనియర్ నాయకులు రేడియం నూర్, మోటర్ షఫివుల్లా, మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, రవీంద్రబాబు, రాజారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, కొండలరావు, సతీష్‌బాబు, నాగూర్‌ఖాన్, వివిద మండలాల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల మాటకు వెంటనే స్పందించిన మంత్రి బిసి



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**
రాష్ట్ర మంత్రి హోదా ఉండి కూడా రోడ్డు మీద ఉన్న ఒక కార్యకర్త మాటను వినడానికి కాన్యాయిని ఆపి మరి మాటి విని వెంటనే అపనులు చేయాలని అదేశించి రోడ్డుభవనాల శాఖ మంత్రి మీకు జోహార్ అంటు మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ గద్దంనాగేశ్వరరెడ్డి. శనివారము రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి తుఫాన వల్ల సంజామల మండలంలోని పాలేరు వాగు వదల్ల దెబ్బ తిన్న పంటను పరిశీలించడానికి వెళ్ల తున్న మంత్రి బిసి జనార్ధనరెడ్డిని కోవెలకుంట్ల పట్టణంలోని బగానపల్లె చౌరస్తా దాటిన తరా ్వత ఒక ముస్లీం కార్యకర్త అనా ్య అంటు కాన్యాయ్‌ని ముందు అరచాడు దీనికి స్పందించిన బిసి సమస్య చెప్పాలని కాన్యాయ్‌ని అపి మరి అడిగి తెలుసుకున్నాడని చైర్మన్ చెప్పారుఈ రోడ్డు దుస్థితి ఒక్క సారి అపి చూడాలని కోరడముతో అపి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని అర్‌అండ్‌బి ఈఈకి అదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా రోడ్డు మీద ఒక సామాన్య కార్యకర్త అన్నా అంటే వెంటనే కాన్యాయ్ అపి సమస్యను పరిస్కరించి మంత్రి బిసి గారు మీకు జోహరా అంటు మాజీ మార్కెట్ యాడు చైర్మన్ కొనియాడారు.

## ఎంఎల్ఏ బుడ్డా సమక్షంలో వరదబాధితులకు ఆర్థిక సహాయం

: రియల్‌ఎస్టేట్ వ్యాపారి రూ.50,116లు అందజేత
: ఆకుల సలాంబాషకు ప్రత్యేకాభినందనలు తెలిపిన ఎంఎల్ఏ



**ఆత్మకూరు, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో వరదలో చిక్కుకోని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాంబాష, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రూ.50,116లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ వరదలో చిక్కుకున్న వారికి ఆర్థిక సహాయం అందించేందుకు సలాంబాషను ఆదర్శంగా తీసుకోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో ఉండి ఆపదలో ఉన్న వారికి సహాయం చేసిన్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపు వస్తుందని అన్నారు. వరదలో నష్టపోయిన కుటుంబాలకు తోచినంత సహాయంను అందించాలని ఎంఎల్ఏ చెప్పారు. వీరి వెంటా పైజుల్లా, ఆకుల మాబాష, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

– వినాయక మండపాల దగ్గర మాజీ ఎమ్మెల్యేకు ఘనసన్మానాలు

**పత్తికొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



పత్తికొండ పట్టణంలో వెలసిన వినాయకుల మండపాలను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆదివారం సందర్శించారు. ఆయా మండపాల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఇడియట్స్ యూత్ ఆధ్వర్యంలో వెలసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇడియట్స్ యూత్ నిర్వాహకులు సతీష్, మధు, సిద్ధ, సవారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. వినాయకుడిని దర్శించుకున్న శ్రీదేవికి ప్రజలు నిరాజనం పట్టారు. అనంతరం ఈగల్స్ అండ్ బుల్స్ ఆధ్వర్యంలో పట్టణంలో మన గ్రోమోర్ సమీపంలో వెలసిన వినాయకుడికి మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. చాలెంజ్ టీం నిర్వాహకులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెలే ్య శ్రీదేవికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు, గాంధీరెడ్ డెకరేషన్ వెంకటేశ్వర్లరెడ్డి, చిన్నహుల్తి సర్పంచ్ కేశవరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ మాజీ ఎమ్మెల్యే నేతృత్వంలోనే ఆదోని నియోజకవర్గ అభివృద్ధి

– మాజీ ఎమ్మెల్యేకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అఫ్సర్‌బాషా

**ఆదోనిలీగల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త;**
సుధీర్ఘ రాజకీయ జీవితంలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షినాయుడు నేతృత్వంలో ఆదోని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అఫ్సర్‌బాషా పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వినాయక చవితి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడిని కలిసి ప్రత్యేకంగా వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా సయ్యద్ అఫ్సర్‌బాషా మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో జిల్లావ్యాప్తంగా వినాయక చవితి పండగను కుల మతాలకు అతీతంగా అన్నివర్గాల వారు కలిసిమెలిసి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆదోనిలో ఎలాంటి సమస్య వచ్చినా సమయస్ఫూర్తితో భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు రాకుండా పరిష్కరిస్తూ ఆదోని అభివృద్ధికి కృషి చేస్తూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయడంలో మీనాక్షినాయుడు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవితాంతం ఆదోని అభివృద్ధికి, ప్రజల ఐక్యతకు సంక్షేమానికి కృషి చేస్తారన్నారు.



## కారు బోల్తా పడి ముగ్గురు మృతి

– నలుగురికి గాయాలు







**ఆలూరు రూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:**
ఆలూరు మండలంలోని హుళేబీడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదోనికి చెందిన మేస్త్రీ గౌస్ బళ్లారిలో ఉన్న తన అక్కకు కుమారుడు జన్మించడంతో చూసేందుకు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి కారులో వెళ్లారు. అయితే ఆదివారం తిరిగి ఆదోనికి వస్తుండగా ఆలూరు మండలంలోని హుళేబీడుకు వచ్చేసరికి కారు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఖాదర్, నస్రీన్, షమీనా భాను ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఈ ప్రమాదంలో మరో నలుగురికి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాద సమాచారం తెలుసుకున్న టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ కుమారుడు గిరి మల్లేష్ గౌడ్ ప్రమాద ఘటనను పరిశీలించి క్షతగాత్రులను దగ్గరుండి 108 వాహనంలో ఎక్కించారు. క్షతగాత్రులను108 సిబ్బంది ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఆలూరు సీఐ శ్రీనివాసనాయక్, ఎస్ఐ నరసింహులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షం పడుతేచాలు ఆకార్యాలయాలకు వెళ్లాలంటే ఇబ్బందులే !



**పగిడ్యాల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**
ప్రభత్వం ప్రజల సంక్షేమం దృష్టిలో వుంచుకుని లక్షలాది . రూపాయలు వెచ్చింది ప్రభత్వ కార్యాలయాలు నిర్మాణం చేపట్టడం జరిగింది. అయితే కార్యాలయాలకు రోడ్డు సౌకర్యం లేనందున ఆకార్యాలయాలకు వెళ్లాలంటే ఆకార్యాలయాలలో విదులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ ్బందులకు గురవుతున్నారు. వర్షం పడితేచాలు ఆయాకార్యాలయాల ముందు భాగంలో వర్షం నీరు నిలిచివుండటంతో కార్యాలయాలకు వెళ్లేందుకు సతమతమైపోతున్నారు. అందుకు నిదర్శనం మండల కేంద్రమైన పగిడ్యాలలోని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యాలయం, పక్కనే ఉన్న వెలుగు కార్యాలయం. ఇటీవల ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వర ్షం నీరు కార్యాలయాల ముందు నిలిచిపోయింది. దీంతో కార్యాలయం సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. వెలుగు కార్యాలయానికి తమ పనులకు కోసం వచ్చే మండలం లోని ఆయాగ్రామాలమహిళా సంఘాలకు చెందిన మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున సంబందిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించవలసిన అవసరంఎంతైనా వుందనీ పలువురు కోరుతున్నారు.

# శ్రీశైలంలో అక్రమణ దుఖాణాల తొలగింపు




**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్08, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానంలో అక్రమణ దుఖాణాలకు ఆదివారంనాడు రెవిన్యూ విభాగం అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈక్రమంలోనే పాతళగంగ రోడ్డులో నిబందనలు ఉల్లఘించి అనుమతులు లేకుండా ఎక్కువ విస్తిరణంలో వేసిన షేడ్డును శ్రీశైలందేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు ఆదేశాల మేరకు జేసిపితో తొలగించారు. ఈక్రమంలోనే క్షేత్రంలో దేవస్థానం అనుమతులు లేకుండా దుఖాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకొవడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు దుఖాణాదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టేంట్ కమీషనర్, రెవిన్యూ విభాగం అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పర్యవేక్షకులు శివప్రసాద్, ఆర్.ఐ శ్రీగిరి తదితరులు పాల్గొన్నారు.

